www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక - 83 బుధవారం 29 మే 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## ఢిల్లీ మద్యం కేసు...
## కేసీఆర్‌కు ముందే తెలుసు

- ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మరో సంచలనం..
- కేసీఆర్ పాత్రేంటో చెప్పేసిన ఈడీ
- ఢిల్లీ మద్యం పాలసీ గురించి కేసీఆర్‌కు కవిత చెప్పారన్న ఈడీ
- ఢిల్లీలోని కేసీఆర్ అధికారిక నివాసంలో తన టీమ్ సభ్యులను కవిత పరిచయం చేసినట్లు వెల్లడి
- కవిత పరిచయం చేసిన వారి నుంచి కేసీఆర్ వివరాలు అడిగి తెలుసుకున్నారన్న ఈడీ

ప్రజావినికిడి,(హైదరాబాద్):

దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లి లిక్కర్ స్కామ్ కేసులో మరో సంచలనం చోటుచేసుకుంది. ఈ స్కామ్‌లో అడ్డంగా బుక్కయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తీహార్ జైల్లో ఊచలు లెక్కెడుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ స్కామ్‌లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఏంటనేది ఈడీ తాజాగా కుండ బద్దలు కొట్టింది. ఢిల్లీ హైకోర్టులో ఇవాళ విచారణ జరగగా.. కేసీఆర్ పాత్రను ఏంటనేది

మిగతాది 2లో...

# గులాబి లెక్క ఆరు

- శాసనసభ ఎన్నికలు జరిగి ఐదు నెలలు కావస్తుంది
- ఈసారి బీఆర్ఎస్‌కు అత్యధిక స్థానాలు వచ్చే అవకాశముందన్న అంచనాలు ఎక్కువగా వినిపిస్తుండటం విశేషం
- గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మూడు, బీజేపీకి నాలుగు స్థానాలు రాగా, ఒకటి ఎంఐఎం దక్కింది
- గతంలో వచ్చిన నాలుగు స్థానాలకు మించి ఈసారి సీట్లు దక్కించుకునే ఛాన్స్ అయితే లేకపోలేదంటున్నారు
- కాంగ్రెస్ హామీలు అమలుపై బిన్నాభిప్రాయాలు, కేసీఆర్‌పై సానుకూలతతో బీఆర్ఎస్‌కు సీట్లు పెరిగే అవశాకం




ప్రజావినికిడి,(హైదరాబాద్):

తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలు ముగిశాయి. అయితే ఈ ఎన్నికల్లో ఎవరికి అత్యధిక స్థానాలు వస్తాయన్న విషయంలో మాత్రం అనేక రకాలు అంచనాలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ అత్యధిక స్థానాలను సాధిస్తుందని ఎక్కువ మంది రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ కూడా గతం కంటే ఎక్కువ స్థానాలను సొంతం చేసుకుంటుందని చెబుతున్నారు. కానీ ఈసారి బీఆర్ఎస్ కు అత్యధిక స్థానాలు వచ్చే అవకాశముందన్న అంచనాలు ఎక్కువగా వినిపిస్తుండటం విశేషం. తెలంగాణ శాసనసభ ఎన్నికలు జరిగి ఐదు నెలలు కావస్తుంది. ఆ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ ఐదునెలలు తిరగక ముందే

మిగతాది 2లో...



## 400 సీట్ల మాట మీరు మరిచిపోండి

- 200 కూడా దాటవు
- గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈ ఎన్నికల్లో బీజేపీ సీట్లు తగ్గుతాయి
- కాంగ్రెస్, 'ఇండియా' కూటమి లబ్ధి పొందుతుంది
- మీరు కనీసం ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేయలేరు.
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



## నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు కాల్!

- తెలంగాణలో వరుస బాంబు బెదిరింపు ఫోన్ కాల్స్ కలకలం
- ఇవాళ ఒకే రోజు ప్రజాభవన్, నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు ఫోన్ కాల్స్
- అలర్ట్ అయిన పోలీసులు బాంబు స్క్వాడ్ సాయంతో విస్తృతంగా సోదాలు
- ఎలాంటి బాంబు ఆనవాళ్లు లభ్యం కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్న పోలీసులు

# బిర్యానీ తింటే.. అంతే సంగతులు

- మీరూ హైదరాబాద్ బిర్యానీ తింటున్నారా?
- మీ ప్రాణాలకి గ్యారెంటీ లేనట్లే..!
- నగరంలోని పలు ప్రాంతాల్లో ఇలాంటి బిర్యానీ తిని హాస్పిటల్ పాలవుతున్న చాలా మంది ప్రజలు
- ఏకంగా కొందరికి ప్రాణాల మీదికొచ్చింది
- ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి



ప్రజావినికిడి,(హైదరాబాద్):

ఆదివారం వచ్చిందంటే చాలు.. అందరికీ నాన్ వెజ్ కావాల్సిందే. ముఖ్యంగా బిర్యానీ అయితే ఖచ్చితంగా ఉండాల్సిందే. రోజూ ఉండే బిజీబిజీ లైఫ్ పక్కన పెట్టి ఫ్యామిలీతో కలిసి మంచి ఫుడ్ తినాలని చాలా మంది అనుకుంటారు. అలా కొంతమంది బయటికి వెళ్లి తింటుంటే, మరికొందరు ఇళ్లలోనే వేడివేడిగా బిర్యానీ చేసుకుని ఆరగిస్తూ ఉంటారు. మార్కెట్లో దొరికే బాస్మతి రైస్ తీసుకొచ్చి నచ్చిన రీతిలో వండుకుని రుచులు ఇస్వాదిస్తూ ఉంటారు. అయితే మార్కెట్లో దొరికే బాస్మతీ రైస్

మిగతాది 2లో...



## కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం!

- చార్మినార్ అంటే మీకెందుకంత చిరాకు..!!
- సీఎంను సూటిగా ప్రశ్నించిన కేటీఆర్
- కాకతీయ కళాతోరణం, చార్మినార్ అనేవి రాచరికపు గుర్తులు కాదు
- వెయ్యేళ్ల సాంస్కృతి వైభవానికి చిహ్నాలు

# రాష్ట్రంలో హింసకు చోటు లేదు



- ఆంధ్రాలో అంత హింస జరిగిన తెలంగాణలో ఒక్క ఘటన కూడా చోటు చేసుకోలేదు
- తాము అధికారంలోకి వచ్చాక ఎన్నో వేడుకలు జరిగాయి
- ఎక్కడ హింసకు తావు లేకుండా శాంతి భద్రతలు చూసుకున్నాం
- రాష్ట్ర కొత్త చిహ్నాన్ని రూపొందిస్తున్నాం
- కొత్త చిహ్నం పనిని ఫైన్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌కు, కళాకారులకు అప్పగించాం
- తెలంగాణ రాష్ట్ర గీతానికి స్వరకల్పన చేసే పనిని అందెశ్రీకి అప్పగించాం
- ఫోన్ ట్యాపింగ్‌తో నాకు ఎలాంటి సంబంధం లేదు
- తాను ఫోన్ ట్యాపింగ్ చేయించడం లేదు
- ప్రస్తుతానికి ఈ అంశాన్ని అధికారులే చూసుకుంటున్నారు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజావినికిడి,(హైదరాబాద్):

ఎన్నికల సమయంలో పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో అంత హింస జరిగిన తెలంగాణలో ఒక్క ఘటన కూడా చోటు చేసుకోలేదు.. రాజకీయ ప్రత్యర్థులు సైతం విమర్శించడానికి వీలు లేకుండా పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ పూర్తి చేశాం.. అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఎన్నో వేడుకలు జరిగాయని.. ఎక్కడ హింసకు తావు లేకుండా శాంతి భద్రతలు చూసుకున్నాం అంటూ పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర చిహ్నంలో రాచరికపు పోకడలు ఉండకూడదన్నదే తమ విధానమన్నారు. తెలంగాణ అంటేనే రాచరికానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు గుర్తొస్తాయ్.. అందుకే రాష్ట్ర కొత్త చిహ్నాన్ని రూపొందిస్తున్నామన్నారు. కొత్త చిహ్నం పనిని ఫైన్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌కు, కళాకారులకు అప్పగించామన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతానికి స్వరకల్పన చేసే పనిని అందెశ్రీకి అప్పగించామని.. ఎవరితో సంగీతం చేయించుకుంటారో తమకు సంబంధం లేదన్నారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీకి ఆహ్వానం అందిస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై సాంకేతిక నిపుణుల సూచనల మేరకు ముందుకెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జ్యూడీషియల్ విచారణ మూడు బ్యారేజీలకే పరిమితమని.. కాళేశ్వరం,

మిగతాది 2లో...

# ప్రజాభవన్‌కు బాంబ్ బెదిరింపు



- పోలీస్ కంట్రోల్ రూమ్‌కి ఆగంతకుడి ఫోన్
- రంగంలోకి దిగిన పోలీసులు
- ప్రజా భవన్‌లో విస్తృత తనిఖీలు
- డాగ్ స్క్వాడ్ బృందం తనిఖీలు
- నివాసం లోపల, పరిసర ప్రాంతాలు, వాహనాలను తనిఖీ చేసిన ఐఎస్‌డబ్ల్యూ, సిఎస్ డబ్ల్యూ పోలీసులు
- రెండు గంటలపాటు తనిఖీలు

ప్రజావినికిడి,(హైదరాబాద్):

ప్రజా భవన్‌లో బాంబ్ ఉందని ఓ ఆగంతకుడు ఫోన్ చేశాడు. దీంతో పోలీసులు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది హుటాహుటిన పరుగులు తీశారు. అందులో ఉంటున్న డిప్యూటీ సీఎం దంపతులు, సిబ్బందిని బయటకు పంపించి అణువణువు తనిఖీ చేపట్టారు. ఫోన్ చేసిన వ్యక్తిని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నం అయ్యారు. తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కుటుంబం ఉంటున్న

మిగతాది 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ప్రజాభవన్‌కు బాంబ్ బెదిరింపు

-మొదటి పేజీ తరువాయి

ప్రజా భవన్‌లో బాంబ్ ఉందని అజ్ఞాత వ్యక్తి ఏకంగా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి చెప్పాడు. వెంటనే రాష్ట్ర పోలీస్ శాఖ అప్రమత్తం అయ్యింది. ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ వింగ్ పోలీస్ అధికారులు రంగంలోకి దిగారు. బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలు ప్రజాభవన్ చేరుకొని అణువణువు తనిఖీ చేపట్టారు. పంజాగుట్ట ఏసీపీ మనోహర్ కుమార్ తన సిబ్బందితో చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రజా భవన్ ఎంట్రన్స్ నుంచి నివాసం లోపల ఉన్న అన్ని గదులను, బెడ్‌రూమ్స్, కిచెన్, డైనింగ్ హాల్, విజిటర్ హాల్స్, డిప్యూటీ సీఎం చాంబర్, జిమ్, గార్డెన్, పరిసర ప్రాంతాలను డాగ్ స్క్వాడ్ బృందం పోలీసులు తనిఖీలు చేశారు.

### వాహనాల తనిఖీ

భట్టి విక్రమార్క కాన్వాయ్, కుటుంబ సభ్యులు వాడుతున్న వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ తర్వాత ప్రజాభవన్‌లో గల అమ్మవారి ఆలయంలో తనిఖీలు చేశారు. ప్రజాభవన్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ప్రజాభవన్‌లో బాంబు ఉందని ఫోన్ చేసిన వ్యక్తిని ట్రేస్ చేసే పనిలో పోలీసులు బిజీగా ఉన్నారు. మొబైల్ సిగ్నల్ ఆధారంగా కనిపెట్టే పనిలో ఉన్నారు. ఫోన్ చేసిన వ్యక్తి ఆకతాయా..? ఉద్దేశపూర్వకంగా ఫోన్ చేశాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రజాభవన్‌లో బాంబ్ ఉందని ఫోన్ రావడంతో పోలీసులు ఉలిక్కిపడ్డారు.



### పేరు మార్పు

సీఎం క్యాంపు కార్యాలయాన్ని గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా భవన్‌గా మార్చారు. క్యాంపు కార్యాలయం రూపు రేఖలు పూర్తిగా మార్చేశారు. అందుకోసం రూ.కోట్లు ఖర్చు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయి, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. దానిని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌గా పేరు మార్చారు. ప్రజా భవన్‌లో ఉండేందుకు రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేయలేదు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ప్రజా భవన్ కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి భట్టి విక్రమార్క దంపతులు ప్రజా భవన్‌లో ఉంటున్నారు.

# బిర్యానీ తింటే.. అంతే సంగతులు

-మొదటి పేజీ తరువాయి

మంచిదేనా? రోగ్యానికి ఏమైనా హాని చేస్తుందా అని ఒక్కసారైనా ఆలోచించారా? అవును.. ఈ విషయం మీరు తప్పకుండా తెలుసుకోవాలి. ఎందుకంటే మనం ఎంతో ఇష్టం తింటున్న బాస్మతీ రైస్ నకిలీదా? అసలైనదా? అని గుర్తించాలి. లేదంటే ప్రాణాలకే ప్రమాదం అంటున్నారు వైద్య నిపుణులు.

బిర్యానీ.. హైదరాబాద్ మహా నగరానికి పెట్టింది పేరు. ఇక్కడ వందల కొద్దీ హోటళ్లు ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున బాస్మతి బియ్యం కొనుగోలు చేస్తుంటారు. వీటిని వండి వార్చి.. నగరం అంతా పెద్ద పెద్ద రెస్టారెంట్లలో వడ్డిస్తుంటారు. సాధారణంగా బాస్మతి బియ్యానికి ఒక రకమైన గులాబీ పూల వాసన వస్తుంది. వేడిగా తింటుంటే.. ఆ వాసన మనకు ఇంకా మంచి రుచిని అందించి ఇంకాస్త ఎక్కువ తినేలా చేస్తుంది. కానీ, ఇప్పుడు అదే మన పాలిట శాపంగా మారనుంది. ప్రస్తుతం చాలా చోట్ల రసాయనాల ద్వారా పండిస్తున్న బాస్మతి బియ్యం విక్రయిస్తున్నారు. ఈ బియ్యంలో అలాంటి పూల వాసన రావడం లేదు.

దీంతో సహజంగా పండించిన బియ్యం మాదిరి మంచి వాసన కోసం బాస్మతి బియ్యంలో అత్యంత ప్రమాదకరమైన లిక్విడ్స్ కలుపుతున్నారు. ఈ లిక్విడ్ కలపడం వల్ల అది ఒరిజినల్ బాస్మతి బియ్యంలా సువాసనలు వెదజల్లుతుంది. చూడటానికి అచ్చం బాస్మతీ బియ్యం లాగే ఉండటం మాత్రమేకాకుండా.. రుచి కూడా అదే మాదిరి ఉంటుంది. దాంతో మనం ఏది సరైనదో.. కాదో.. తెలుసుకోలేకపోతున్నాం. హైదరాబాద్ నగరంలోని చాలా వరకు హోటళ్లలో ఇదే పరిస్థితి. అవగాహన లేకుండా ఇలాంటి ప్రమాదకరమైన బాస్మతీ రైస్ తింటే ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లే అవుతుంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఇలాంటి బిర్యానీ తిని ప్రజలు చాలా మంది హాస్పిటల్ పాలవుతున్నారు. వారిలో కొందరికి ఏకంగా ప్రాణాల మీదికొచ్చింది. ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై ప్రజల్లో కూడా అవగాహన కల్పించి కట్టడి చేయాలని అధికారులను కోరుతున్నారు.

: కుళ్లిన కూరగాయాలు, కాలం చెల్లిన ఫుడ్.. కల్తీపై తెలంగాణ సర్కార్ సీరియస్ యాక్షన్



కల్తీ వ్యవహారం తెలంగాణను కుదిపేస్తోంది. సర్కార్ సీరియస్ వార్నింగ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా మెరుపు దాడులు కంటిన్యూ అవుతున్నాయి. మొదలైన ఫుడ్ సేఫ్టీ అధికారుల సీరియస్ యాక్షన్ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతోంది. ఖమ్మం, మేడ్చల్ జిల్లాలోను ప్రముఖ హోటల్స్, రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు చేశారు ఫుడ్ సేఫ్టీ అధికారులు. కుళ్ళిన కబాబులు, ఎక్స్‌పైరీ మసాల దినుసులు సీజ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులతో హోటల్స్, రెస్టారెంట్ల యాజమానులు హడలిపోతున్నారు. .

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతన్న పేరు మోసిన రెస్టారెంట్లు, హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ, టాస్క్‌ఫోర్స్ అధికారుల మెరుపు దాడులు కొనసాగుతున్నాయి. గతం వారం రోజులుగా హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రముఖ హోటల్స్, రెస్టారెంట్‌లపై రైడ్స్ చేసి వాటి భాగోతం బట్టబయలు చేస్తున్నారు. లోట్టలేసుకొని లాగించే ఫుడ్ ప్రియుల కళ్లు తెరిపిస్తున్నారు. హోటల్స్, రెస్టారెంట్స్‌లో జరుగుతున్న వాస్తవి పరిస్థితిని ప్రజల కళ్లకు కడుతున్నారు. ప్రముఖ రెస్టారెంట్లు, హోటళ్లపై మెరుపు దాడులు చేసి కాలం చెల్లిన ఫుడ్, వస్తువులు, నూనె సీజ్ చేస్తున్నారు. రీసెంట్ గా మేడ్చల్‌లోని తాజా హాలిడే రెస్టారెంట్‌లో తనిఖీలు చేశారు. స్టోర్ రూమ్‌లో ఫుడ్ కలర్స్ గుర్తించారు అధికారులు. అలాగే కుళ్లిపోయిన కూరగాయలు, నిమ్మకాయలు గుర్తించారు. లేబుల్ లేని టీపొడి, పురుగులు పట్టిన కొర్రలు సీజ్ చేశారు. అంతేకాకుండా వట్టినాగులపల్లి ప్రిజం రెస్టారెంట్, బార్‌లో తనిఖీలు చేశారు అధికారులు. కాలం చెల్లిన ఆహార పదార్థాలు సీజ్ చేశారు. వంటగదిలో దుర్వాసన, మురుగు నీరు పేరుకుపోయినట్లు గుర్తించారు.

హైదరాబాద్‌లో స్టార్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్, ఫుడ్ సేఫ్టీ దాడులను తెలంగాణ వ్యాప్తంగా కొనసాగిస్తున్నారు. ఖమ్మంలోని ప్రముఖ హోటల్స్, రెస్టారెంట్‌లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేశారు. రెస్ట్ ఇన్, శ్రీశ్రీ, హవేలీ రెస్టారెంట్‌లో తనిఖీలు కొనసాగించారు. విస్తుపోయే నిజాలు కళ్లకు కట్టారు. నిల్వ ఉంచిన పాచిపోయిన చికెన్, నాసిరకం మసాలాలు సీజ్ చేశారు. రెస్ట్ ఇన్ హోటల్లో వినియోగదారులకు విక్రయించేందుకు నిల్వ ఉంచిన చికెన్ కబాబ్ లను కాల్వలో వేయించారు ఫుడ్ కంట్రోలర్ అధికారులు. ఆహార పదార్థాల శాంపిల్స్ సేకరించిన అధికారులు హోటల్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు.

పాడైపోయిన, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలతో వేడివేడిగా వంటకాలు తయార్ చేయడమే కాకుండా.. ఎక్స్‌పైరీ అయిపోయిన ఇంగ్రీడియంట్స్‌తో బిర్యానీ రెడీ చేస్తున్నట్లు అధికారులు రైడ్స్‌లో గుర్తించారు. అంతేకాదు కల్తీ నూనెలు, పాలు, మసాలా దినుసులు, తృణధాన్యాలు, పిండి, వాటర్ బాటిల్స్ సహా దేనిని వదలకుండా ప్రతీదాన్ని కల్తీ చేసి ఫుడ్ తయార్ చేస్తున్నారు. ఇక ఐస్‌క్రీమ్స్, కాఫీ, టొమాటో సాస్, వెజిటెబుల్ ఆయిల్స్, నెయ్యి.. ఇలా ఏ ఆహార పదార్థాన్ని తీసుకున్నా.. అన్నింట్లోనూ అదే దుస్థితి కొనసాగుతోంది. రెస్టారెంట్లు, హోటళ్లు%ౌ%ఆహార భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో.. ప్రజల ఆరోగ్య భద్రతా ప్రమాణాల దృష్ట్యా ప్రభుత్వం సీరియస్ ఆదేశాలు జారీచేసింది. కల్తీ విషయంలో ఎంత పెద్ద వారున్న ఉపేక్షించేదే లేదంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. దాంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడుల కొరడా ఝుళిపించారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడులతో హోటల్స్, రెస్టారెంట్ల నిర్వాహకుల్లో వణుకుమొదలైంది. ఏక్షణం, ఎటు వైపు నుంచి ఏ అధికారి వచ్చి రైడ్ చేస్తాడో తెలియక టెన్షన్ పడుతున్నారు.

# ఢిల్లీ మద్యం కేసు... కేసీఆర్‌కు ముందే తెలుసు

-మొదటి పేజీ తరువాయి

పూసగుచ్చినట్లుగా ఈడీ వివరించింది. లిక్కర్ స్కాం గురించి కేసీఆర్‌కు ముందే తెలుసని ఈడీ తేల్చిచెప్పేసింది. ఢిల్లీ హైకోర్టులో వాదనల సందర్భంగా ఈ విస్తుపోయే విషయాలు ఈడీ బయటపెట్టింది. ఢిల్లీ మద్యం విధానం, రిటైల్ వ్యాపారం గురించి తండ్రి కేసీఆర్‌కు వివరాలన్నీ కవిత ముందే చెప్పినట్లు ఈడీ వెల్లడించింది. అంతేకాదు.. తన టీం సభ్యులను ఢిల్లీలో కేసీఆర్‌కు.. ఆయన అధికారిక నివాసంలో కవిత పరిచయం చేశారని ఈడీ చెప్పింది. కవిత పరిచయం చేసిన వారి నుంచి మద్యం వ్యాపారం వివరాలను కూడా కేసీఆర్ అడిగి తెలుసుకున్నారని ఈడీ ఆరోపించింది. దీన్ని బట్టి చూస్తే.. ఒక్క మాటలో చెప్పాలంటే కవితకు నాన్నే మార్గదర్శి అన్న మాట.

### కవితకు బెయిలా.. అస్సలు అక్కర్లేదు!

ఇదిలా ఉంటే.. ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై విచారణ ముగిసింది. ఈ సందర్భంగా కవితపై సంచలన ఆరోపణలే చేసింది ఈడీ. ఈ కేసు మొత్తంలో ఉంది ఒక్కరే మహిళ అని అందుకే బెయిల్ పొందే అర్హత ఉందని కవిత చెప్పిన విషయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఈడీ, సీబీఐ కోర్టులోనే చెప్పడం జరిగింది. 'కవిత ఏమీ సాధారణ గృహిణి కాదు.. ఒక రాష్ట్రానికి సీఎంగా పనిచేసిన వ్యక్తి కుమార్తె. విదేశాల్లో ఫైనాన్స్‌లో మాస్టర్స్ చదివి వచ్చి రాజకీయంగా ఉన్నత స్థానాలను చూశారు. అనేక కంపెనీల్లో భాగస్వామ్యురాలిగా ఉన్నారని, మరికొన్ని సంస్థల్లో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నారని కొన్నింటిలో అధీకృత సంతకం చేస్తే హోదాతో ఉన్నారు. కవిత ఎంత శక్తిమంతురాలో కవిత సాక్షులను బెదిరించిన తీరు చూస్తే అర్థమవుతుందని ఆ వివరాలు అన్ని కోర్టు ముందు ఉన్నాయి. మహిళగా ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలన్న అంశాన్ని అసలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లోనే మహిళలకు సంబంధించిన బెయిల్ ప్రత్యేకంగా తీసుకోవాలని గతంలో ఢిల్లీ హైకోర్టు స్పష్టమైన తీర్పులు ఇచ్చిందని ప్రస్తావించింది. ఢిల్లీలో మద్యం వ్యాపారం చేయడం కోసం కవిత తన వద్దకు వచ్చినట్లు మాగుంట శ్రీనివాసరెడ్డి వాగ్మూలంలో స్పష్టం చేశారు' అని ఢిల్లీ హైకోర్టులో ఈడీ ఒక్కో సంచలన విషయాన్ని బయటపెట్టింది.

### అవును అంతా చెప్పేశారు!

అంతేకాదు.. కవిత తన టీమ్‌ను ఎలా పరిచయం చేశారు..? ఎవరెక్కడ భేటీ అయ్యారు..? ఎన్ని కోట్లు ఎప్పుడెప్పుడు ఇచ్చారు..? ఇలా అన్ని విషయాలను సైతం ఇదివరకు ఈ విచారణలో భాగంగా చెప్పిన వారి వాంగ్మూలంను కూడా బయటపెట్టింది ఈడీ. 'ఈ వ్యవహారంపై మార్చి 2021లో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌తో భేటీ అవ్వగా కవితను కలవాలని, రూ. 100 కోట్ల వరకు పెట్టుబడి పెట్టడానికి కవిత సిద్ధంగా ఉన్నారు. కవితనే సంప్రదింపులు జరపాలని చెప్పినట్లు వాగ్మూలంలో మాగుంట చెప్పారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని కవిత నివాసంలో భేటీ అయినట్లు మాగుంట చెప్పారు. కేజ్రీవాల్ రూ. 100 కోట్లు సర్దుబాటు చేయాలని కోరారని అందులో రూ. 50 కోట్లు ఇవ్వాలని, ఇందుకోసం బుచ్చిబాబు వచ్చి కలుస్తాడని కవిత చెప్పిందని మాగుంట వాగ్మూలంలో చెప్పారు. బుచ్చిబాబు, మాగుంట రాఘవను మరుసటి రోజు వెళ్లి కలవగా రూ. 30 కోట్లు ఇచ్చారని..వాటిలో రూ. 25 కోట్లు నగదు రూపంలోనే ఇచ్చినట్లు చెప్పారు. మాగుంట రాఘవ కూడా తన వాగ్మూలంలో ఇదే విషయాన్ని చెప్పారు. ఒప్పందం ప్రకారం తాను రూ. 25 కోట్లు బుచ్చిబాబు, అభిషేక్ బోయినపల్లికి ఇచ్చినట్లు రికార్డు చేశారు. రెండు సార్లుగా ఈ మొత్తాన్ని ఇచ్చామని, చెన్నైలో రూ.10 కోట్లు ఒకసారి, అభిషేక్ బోయినపల్లి చెప్పిన అడ్రస్‌లో మరోసారి రూ.15 కోట్లు రాఘవ మాగుంట సిబ్బంది గోపి కుమరన్ ఇచ్చినట్లు చెప్పారు. ఇదే విషయాన్ని గోపి కుమరన్ తన వాగ్మూలంలో స్పష్టత ఇచ్చారని క్లియర్ కట్‌గా చెప్పారు. ఆ తర్వాత కవిత తన టీంలో సభ్యులైన బుచ్చిబాబు, అభిషేక్ బోయినపల్లి, అరుణ్ పిళ్లైలను కేసిఆర్‌కు ఢిల్లీ నివాసంలో పరిచయం చేశారు. అదే సందర్భంలో సమీర్ మహేంద్రును కేసీఆర్‌కు బుచ్చిబాబు పరిచయం చేశారు. ఆ తర్వాత కేసీఆర్ ఢిల్లీ మద్యం విధానం, వ్యాపారం, పెట్టుబడులు, రిటైల్ వ్యాపారంపై సమీర్ మహేంద్రును అడిగి వివరాలు తెలుసుకున్నారు. డబ్బులు ముట్టజెప్పిన విషయంతో పాటు, కేసీఆర్‌తో భేటీ వివరాలను గోపీ కుమారన్ వాగ్మూలంలో స్పష్టంగా రికార్డు చేశారు. ఇండో స్పిరిట్స్‌లో 33 శాతం వాటా కవిత కలిగి ఉన్నారు.. కవితకు బినామీగా అరుణ్ పిళ్లై వ్యవహరించారు. ఢిల్లీ మద్యం వ్యాపారం గురించి అరుణ్ పిళ్లైనే శరత్ చంద్రారెడ్డిని కలిసి చర్చించారు' అని పూసగుచ్చినట్లుగా కోర్టుకు ఈడీ చెప్పేసింది.

### మొత్తం ధ్వంసం చేశారు..!

'ఢిల్లీలో కొత్త మద్యం విధానం రాబోతోంది. ఈ విషయంలో కేజ్రీవాల్, మనీష్ సిసోడియాలు కవితకు సహకరిస్తామని అందుకు రూ. 100 కోట్లు ఇవ్వాలని అడిగారు. ఈ విషయం అరుణ్ పిళ్లై చెప్పినట్లు శరత్ రెడ్డి చెప్పారు.

## రాష్ట్రంలో హింసకు చోటు లేదు

-మొదటి పేజీ తరువాయి



మేడిగడ్డ, సుందిళ్లపై న్యాయ విచారణ జరుగుతోందన్నారు. నివేదిక తర్వాత తదుపరి నిర్ణయం ఉంటుందన్నారు.

### నేను అలాంటి పనులు చేయను: సీఎం రేవంత్

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉన్నందున ఫోన్ ట్యాపింగ్‌పై సమీక్ష జరపలేదని తెలిపారు. ప్రస్తుతానికి ఈ అంశాన్ని అధికారులే చూసుకుంటున్నారని పేర్కొన్నారు. హార్డ్ డిస్కులను ధ్వంసం చేశారని, బ్యాకప్ డేటాకు సంబంధించిన హార్డ్ డిస్కులు ఫామ్ హౌస్ లో ఉందో ఎక్కడ ఉందో విచారించి అధికారులు తేల్చాల్సి ఉంది.

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ వ్యవహారంలో తన ప్రమేయం లేదన్నారు. కొన్ని వస్తువులు పోయాయన్న ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని.. తన పరిపాలన పూర్తి పారదర్శకమంటూ సీఎం రేవంత్ వివరించారు. అధికారం మారాక జరిగిన బదిలీల్లో కొన్ని వస్తువులు మాయమయ్యాయని.. బాధ్యులు ఎవరో తేల్చే క్రమంలో ట్యాపింగ్ అంశం బయటకు వచ్చిందన్నారు. తమ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ జరపదని.. తీవ్రవాదులు, జాతి వ్యతిరేక శక్తుల ఫోన్లు ట్యాప్ చేయవచ్చు.. అంటూ రేవంత్‌రెడ్డి అన్నారు. అన్నింటికీ సీబీఐ విచారణ అడిగే హరీష్ రావు, కేటీఆర్.. ఫోన్ టాపింగ్ అంశాన్ని సీబీఐకి ఇవ్వాలని ఎందుకు అడగడం లేదని సీఎ రేవంత్ ప్రశ్నించారు.ఫోన్ ట్యాపింగ్‌తో నాకు ఎలాంటి సంబంధం లేదన్నారు. తాను ఫోన్ ట్యాపింగ్ చేయించడం లేదని, అలాంటి పనులు కూడా చేయనని చెప్పారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే చాలా విషయాలు ఆయనతో చర్చించేది ఉందన్నారు.

రాష్ట్రంలో విద్యుత్ సమస్యల్లేవు, కరెంట్ కోతలు లేవని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరిగినా లోటు లేకుండా సప్లై చేస్తున్నామని రేవంత్ పేర్కొన్నారు. అనుకోని అవాంతరాలతో ఎక్కడైనా తాత్కాలికంగా సరఫరా నిలిస్తే, దాన్ని రిపేర్ చేసే వరకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ సగటు వినియోగం 100 నుంచి 140కి పెరిగిందన్నారు.

## గులాబీ లెక్క ఆరు

-మొదటి పేజీ తరువాయి

పుంజుకుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.. తెలంగాణలో పదిహేడు పార్లమెంటు నియోజకవర్గాలున్నాయి. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మూడు, బీజేపీకి నాలుగు స్థానాలు రాగా, ఒకటి ఎంఐఎం దక్కించుకుంది. మిగిలిన తొమ్మిది స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. ఈసారి కాంగ్రెస్ కు గతం కంటే ఎక్కువగానే సీట్లు దక్కే అవకాశముందని చెబుతున్నారు. అధికారంలో ఉండటంతో పాటు మరో అవకాశం ఇద్దామన్న జనం నాడి కూడా ఆ పార్టీకి అనుకూలించే అంశంగా భావిస్తున్నారు. అదే సమయంలో బీజేపీ కూడా గతం కంటే తెలంగాణలో బలోపేతమయిందని అంటున్నారు. గతంలో వచ్చిన నాలుగు స్థానాలకు మించి ఈసారి సీట్లు దక్కించుకునే ఛాన్స్ అయితే లేకపోలేదంటున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ విషయానికి వస్తే గతంలో గెలిచిన తొమ్మిది స్థానాలు రాకపోవచ్చు కానీ కనీసం ఆరింటిలో ఆ పార్టీ గెలిచే అవకాశముందని చెబుతున్నారు. ప్రస్తుతం ఆ పార్టీ ఉన్న పరిస్థితుల్లో ఆరు స్థానాలు గెలవడమంటే ఆషామాషీ విషయం కాదు. ఇందుకు అనేక కారణాలున్నాయి. కేసీఆర్ పై సానుభూతి తో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను సక్రమంగా అమలు చేయకపోవడం, విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు, కరువు, పంటలను కొనుగోలు చేయకపోవడం వంటి కారణాలు బీఆర్ఎస్ కు లాభించే అంశాలుగా చెబుతున్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బస్సు యాత్రతో బయలుదేరిన కేసీఆర్ కు జనం పోటెత్తడాన్ని కూడా ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కరువు రావడంతో రైతాంగం ఇబ్బందులు పాలయింది. అలాగే అకాల వర్షాలు కూడా అన్నదాతలను నట్టేట ముంచాయి. ధాన్యం కొనుగోలు కూడా సక్రమంగా జరగకపోవడంతో కర్షకులు కారు పార్టీ వైపు చూశారన్న అంచనాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. కేసీఆర్ గత పదేళ్ల పాలనపై అసంతృప్తితో కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చుకుంటే ఇప్పుడు అసలుకే మోసం వచ్చిందంటూ రైతాంగం కూడా కొంత గులాబీ పార్టీ వైపు టర్న్ అయినట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మహిళలు, రైతులు, యువత కూడా కొంత భాగం కేసీఆర్ పార్టీ వైపు చూడటంతో ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో కారు స్పీడ్ మామూలుగా ఉండదన్న టాక్ కూడా వినిపిస్తుంది. ఆరు కంటే ఎక్కువ స్థానాలు వచ్చినా ఆశ్చర్యం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే ఏ విషయం తెలియాలంటే జూన్ 4వ తేదీ వరకూ ఆగాల్సిందే.

## కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం!



హైదరాబాద్ : తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే పలుమార్లు బహిరంగంగా వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కేసీఆర్ తీసుకొచ్చిన టీఎస్ స్థానంలో రేవంత్ టీజీ తీసుకొచ్చారు. తాజాగా అధికారిక చిహ్నంలో మార్పులు చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. కేసీఆర్ హయాంలో రూపొందించిన రాష్ట్ర అధికారిక చిహ్నంలోని కాకతీయ కళాతోరణాన్ని తీసేస్తున్నట్లు రేవంత్ ఢిల్లీ వేదికగా ప్రకటించారు. రేవంత్ నిర్ణయంపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మీకు కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం.. చార్మినార్ చిహ్నం అంటే మీకెందుకంత చిరాకు అని రేవంత్‌ను సూటిగా ప్రశ్నించారు. ఇదెక్కడి మూర?పు ఆలోచన అని మండిపడ్డారు. కాకతీయ కళాతోరణం, చార్మినార్ అనేవి రాచరికపు గుర్తులు కాదు.. వెయ్యేళ్ల సాంస్కృతి వైభవానికి చిహ్నాలు అని పేర్కొన్నారు. అవి వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలు అని కేటీఆర్ గుర్తు చేశారు. జయజయహే తెలంగాణ గీతంలో ఏముందో తెలుసా ? "కాకతీయ" కళాప్రభల కాంతిరేఖ రామప్ప. గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే.. "చార్మినార్". వీటిన్నంటిని అధికారిక గీతంలో కీర్తించి.. అధికారిక చిహ్నంలో మాత్రం అవమానిస్తారా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇవాళ తెలంగాణ గుర్తులు మారుస్తామంటున్నారు.. రేపు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సరిహద్దులూ చెరిపేస్తారా..? గత పదేళ్లుగా.. ప్రభుత్వ అధికారిక చిహ్నంపై.. యావత్ తెలంగాణ సమాజం ఆమోద ముద్ర ఉంది. సబ్బండ వర్ణాల మనసు గెలుచుకున్న సంతకమూ ఉంది. రాజకీయ ఆనవాళ్లను తొలగించాలన్న కక్షతో.. రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని చెరిపేస్తే సహించం అని కేటీఆర్ అన్నారు. పౌరుషానికి ప్రతీకైన ఓరుగల్లు సాక్షిగా%ౌ% మీ సంకుచిత నిర్ణయాలపై సమరశంఖం పూరిస్తాం..! తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తాం..! అని కేటీఆర్ స్పష్టం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం  తెలుగు దినపత్రిక
బుధవారం 29 మే 2024

# మున్సిపల్ సిబ్బంది నిద్రిస్తున్నారా..?

- ● డ్రైనేజీ కంపు కనిపించడం లేదా....
- ●శంషాబాద్ ఆర్.బి. నగర్ లో పొంగిపొర్లుతున్న డ్రైనేజ్..
- ●దుర్వాసన వస్తున్న మున్సిపల్ సిబ్బందికి కనిపించడం లేదా..
- ● ఇబ్బంది పడుతున్న స్థానికులు..
- ●తక్షణమే డ్రైనేజ్ సమస్యల పరిష్కారం చేయాలి..





ప్రకవినికిడి,(శంషాబాద్):మే 28, రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ ఆర్.బి. నగర్ లో భారీగా డ్రైనేజ్ వాటర్ పొంగిపొర్లుతున్న మున్సిపల్ కౌన్సిలర్, కమిషనర్,సిబ్బంది పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపించారు. శంషాబాద్ ఆర్.బి. నగర్ కాలనీ లో డ్రైనేజ్ వాటర్ పొంగిపొర్లుతున్న దుర్వాసన వస్తున్న మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. కాలనీవాసులు రోడ్డు వెంట దుర్వాసన డ్రైనేజ్ వాటర్ తో ఇబ్బంది పడుతున్నారని తక్షణమే డ్రైనేజ్ సమస్యల పరిష్కారం చేయాలని కమిషనర్, కౌన్సిలర్ కు స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ రోడ్డు వెంట నిత్యం వందలాది మంది మహిళలు చిన్నపిల్లలు ప్రయాణిస్తూ ఉంటారు వారితో పాటు మున్సిపల్ సిబ్బంది అధికారులు కూడా వెళ్తూ ఉంటారు కానీ చూసి చూడనట్టు వ్యవరిస్తున్నారా.. రోడ్డుపై డ్రైనేజీ వాటర్ భారీగా నిల్వ ఉండడంవల్ల వాహనాదారులకు దుర్వాసులతోపాటు అనేక ఇబ్బంది. కలుగుతుందని తక్షణమే సమస్యల పరిష్కారం చేయాలని కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు,సిబ్బంది నిర్లక్ష్యం వీడి సమస్యల పరిష్కారం చేయాలని కోరుతున్నారు.

# చెట్ల కొమ్మలు తొలగింపు..



ప్రజావినికిడి,(అంబర్ పేట్): అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు అంబర్పేట్ డివిజన్ న్యూ పటేల్ నగర్ లో విద్యుత్ వైర్ల పైన,ఇండ్ల పైన ప్రమాదకరంగా ఉన్నటువంటి చెట్ల కొమ్మలను సంబంధిత సిబ్బందిచే తొలగింప చేస్తున్న అంబర్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్.ఈకార్యక్రమంలో హార్టికల్చర్ సూపర్వైజర్ లక్ష్మణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్ చారి,ఉపేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా నూతన భవనాన్ని ఖచ్చితంగా నిర్మించాల్సిందే...

### ఉస్మానియా ప్రభుత్వ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం.. హాజరైన ప్రొఫెసర్ కోదండరాం..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** మే28, ఉస్మానియ దవాఖానకు వచ్చే పేద రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ఉస్మానియా నూతన భవనాన్ని ఖచ్చితంగా నిర్మించాల్సిందేనని , అయితే కొత్త భవనం నిర్మించాలంటే, పాత భవనం కూల్చివేస్తారా లేక చంచల్ గూడ ప్రింటింగ్ ప్రెస్ ఖాళీ స్థానం లో లేదా,గోశామహల్ పోలీస్ గ్రౌండ్స్ లోనైన నిర్మిస్తారనేది ప్రభుత్వ ఇష్టమని తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కొందండరాం పేర్కొన్నారు.ఈ మేరకు ఉస్మానియా ఆసుపత్రిలో తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఉస్మానియా హాస్పిటల్ నూతన భవన నిర్మాణంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఉస్మానియా ప్రభుత్వ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ ఎంపీ అజీజ్ పాషా,

ఉస్మానియా యూనిట్ సభ్యులు డా.రంగా అజ్మీర,జనరల్ సెక్రటరీ,ఇతర సభ్యులు ఉస్మానియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. బి.నాగేందర్,పత్రిక సంపాదకులు అమీర్ అలీ ఖాన్,ఓఎంసీ అల్యూమినియం ట్రస్ట్ ఛైర్మెన్ డా.ఎన్ కృష్ణ రెడ్డి,డా. ఎస్.కృష్ణమూర్తి, ఉస్మానియా హాస్పిటల్ వివిధ విభాగాల హెచ్.ఓ.డి లు,నర్సుల సంఘం నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు మూడు గంటల పాటు ఉస్మానియా హాస్పిటల్ నూతన భవన నిర్మాణం పై అందరి అభిప్రాయాలను సేకరించారు. అనంతరం ప్రో.కోదండరాం మాట్లాడుతూ, ఉస్మానియా హాస్పిటల్ లో పాత భవనాన్ని మూసివేయడం వల్ల రోగులకు సరిపడా పడకలు లేక వైద్యులు అనేక ఇబ్బందులు మధ్య వారికి వైద్య సేవలు అందిస్తూ ప్రాణాలు కాపాడుతున్నారన్నారుఉస్మానియా హాస్పిటల్ కొత్త భవనం నిర్మించాలని వైద్యులందరు ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు.గత ప్రభుత్వం ఈ ఉస్మానియా హాస్పిటల్ భవనాన్ని నిర్మిస్తామని ప్రకటించి,భవన నిర్మాణాననికి అవసరమైన 200 కోట్లను ప్రకటించి, వాటిని వినియోగించకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ఉస్మానియా హాస్పిటల్ నూతన భవన నిర్మాణం కోసం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, తామంతా భవన నిర్మాణం కోసం భాగస్వాయులు అవుతామని ఆయన తెలిపారు.రాష్ట్రంలో ఉస్మానియా ఆసుపత్రికి ఎంతో ఘన చరిత్ర ఉందని,అలాంటి చరిత్ర కలిగిన ఆసుపత్రిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అజీజ్ పాషా మాట్లాడుతూ, ఉస్మానియా హాస్పిటల్ నూతన భవన నిర్మాణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని, దానికి తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ఒకే భవనంలో అన్ని విభాగాల రోగులను పెట్టి,వైద్య సేవలు అందించడం,అటు వైద్యులకు ఇటు సిబ్బంది, రోగి సహాయకులకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతోందని అన్నారు. అనంతరం డాక్టర్ బొంగు రమేష్ మాట్లాడుతూ,ఈసారి ఉస్మానియా హాస్పిటల్ నూతన భవన నిర్మాణము కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టాల్సిందేనని, తెలంగాణ ఉద్యమ రథసారథి,సకల జనుల సమ్మెను చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగా ప్రో కోదండరాం సాదించారో,అలాగే ఉస్మానియ నూతన భవనాన్ని ఆయన నాయకత్వంలో నిర్మించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు.

## స్వర్గీయ నందమూరి తారక రామారావు101వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాటు వద్ద నివాళు లర్పిస్తున్న అబ్దుల్లాపూర్ మెట్టు ఎంపీటీసీ తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్.



ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్): అబ్దుల్లాపూర్మెట్ మండలం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు101వ,వజయంతి సందర్భంగాఎన్టీఆర్ ఘాటు వద్ద అబ్దుల్లాపూర్మెట్ ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్ ఘనంగా నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ, చిత్ర సీమలో ఎనలేని పాత్రలు పోషించిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజలకు ఎంతో సేవ చేశాడని మర్చిపోలేని మహా వ్యక్తి గొప్ప వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు.ద

## డిపార్టమెంటల్ టెస్ట్ తేది మార్పుకు టి.యస్.పి.యస్.సి ప్రతిపాదన...

### ఎన్నికల కమిషన్ నిర్ణయమే తరువాయి!.... టి పి టి ఎఫ్ నేతలు హర్షం..

రంగారెడ్డి మే 28 (ప్రజా వినికిడి): పాఠశాలల ప్రారంభ తేది అయిన జూన్ 12 న నిర్వహించనున్న టి ఎస్ పి ఎస్ సి డిపార్ట్ మెంటల్ టెస్ట్ ను మార్చాలని టి.పి.టి.యఫ్ రాష్ట్ర కమిటీ చేసిన ప్రాతినిధ్యం మేరకు జూన్ 21కి మార్చుతూన్నట్లు టియస్పియస్సి ఉన్నతాధికారులు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నేతలు ఒక ప్రకటనలో తెలిపింది. బదిలీలు మరియు పదోన్నతులకు సంభందిచిన ఫైల్ తెలంగాణ ఎన్నికల కమీషన్ కు పంపడం జరిగిందని, ఎన్నికల కమీషన్ అనుమతి రాగానే షెడ్యూల్ విడుదల చేస్తామని విద్యాశాఖ ఉన్నతాధికారులు తెలిపారని తెలంగాణ ప్రోగ్రెసివ్ల టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వై.అశోక్ కుమార్,పి.నాగిరెడ్డి లు ఒక ప్రకటన లో తెలిపారు. ప్రస్తుతం ఉన్న కోర్ట్ ఆదేశాల మేరకు 2010 కంటే ముందు నియమకం అయిన వారికి టెట్ అర్హత లేకుండానే పదోన్నతులు కలిపిస్తామని, పండిట్ , పి.ఇ.టి పోస్ట్ లు పాఠశాలలకు కేటాయింపు పూర్తి చేసి అదే షెడ్యూల్ లో పదోన్నతులు ఇవ్వనున్నట్లు వారు వివరించారు.ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేస్తారని వారు వివరించారు. గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుల (మోడిఫైడ్) సవరించిన సర్వీస్ రూల్స్ ఫైల్ ను ముఖ్యమంత్రి ఆమోదించిన వెంటనే గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు మరియు పదోన్నతుల షెడ్యూల్ జారీ చేస్తామని అధికారులు తెలిపారని టిపిటిఎఫ్ అధ్యక్షులు వై.అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి తెలిపారు.

# డాక్యుమెంటరీ పురస్కారం అవార్డు అందుకున్న సతీష్ లాల్..





ప్రజావినికిడి,(నాగోల్): సతీష్ లాల్ అందేకార్, నేను హైదరాబాద్ కి చెందిన ఫోటోగ్రాఫర్ సుప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అలాగే 170 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మక రాయల్ ఫోటోగ్రఫీ సొసైటీ హాఫ్ గ్రేట్ బ్రిటన్ వారు నాకు అసోసియేట్ హానర్ ను బహుకరించడం జరిగింది..ప్రపంచ ఫోటోగ్రఫీ రంగంలో ఫోటోగ్రాఫర్లకు వారు అందిస్తున్న రెండవ అత్యున్నత పురస్కారం మన దేశం నుంచి నాకు లభించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను.గత 10 సంవత్సరాలుగా ఒడిషా రాష్ట్రంలోని ఆలివ్ రిడ్లీ తాబేల్లపై, వాటి జీవన విధానం పై,మానవ తప్పిదాలు వల్ల వాటికి జరుగుతున్న ముప్పు పై నేను చేసిన ఫోటో డాక్యుమెంటేషన్ను వారికి సమర్పించినందుకు నేను ఈ ఘనతను సాధించాను. ప్రతి సంవత్సరం ఒడిస్సా తీర ప్రాంతానికి 10 రోజుల వ్యవధిలో 8 లక్షల నుంచి 10 లక్షల వరకు తాబేళ్లు వచ్చి గుడ్లు పెడతాయి,ఒక్కో తాబేలు 150 నుంచి 180 గుడ్లు పెడతాయి, 45 రోజుల తరువాత ఆ గుడ్లు నుంచి కోట్లాది తాబేలు పిల్లలు వచ్చి అవి కూడా సముద్రంలోకి వెళ్ళి పోతాయి..

ఆలివ్ రిడ్లీ తాబేళ్లను అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సమితి అంతరించి పోయే జీవుల జాబితాలో చేర్చడం జరిగింది. ప్రకృతి విపత్తులు,ఈ జీవుల స్మగ్లింగ్ వల్ల ఇవి అంతరించి పోయే ప్రమాదంలో ఉన్నాయి.ఇలాంటి క్లిష్టమైన అంశంపై నేను తీసిన ఫోటో డాక్యుమెంటరీ కి ఈ పురస్కారం లభించింది. ఈ పురస్కారం అందుకోవాలంటే ఎదైనా ఒక వైవిధ్యభరితమైన అంశంపై ఫోటో డాక్యుమెంటరీ చేయవలసి వస్తుంది. దాంతో పాటు ఫోటోగ్రఫీపై ఎంతో నైపుణ్యం,వారు నియమించిన ఎన్నో కఠినమైన నియమ నిబంధనలు పాటిస్తూ 15 ఫోటోలతో కూడిన ఒక డాక్యుమెంటేషన్ సపర్పించాల్సి ఉంటుంది.ఆ తరువాత ఫోటోగ్రఫీలో నిష్ణాతులైన జడ్జిలతో కూడిన ఆరుగురి బృందం ప్రతి ఫోటోను క్షుణ్ణంగా పరిశీలించి అవన్నీ కూడా వాళ్ళ నియమ నిబంధనలకు అనుగుణంగా ఉంటే ఈ అవార్డును ప్రకటిస్తారు.



## స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** తెలుగువారి ఖ్యాతిని ఖండాతరాలకు చాటిచెప్పిన మహోన్నత శక్తి నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా పనామా(ఎన్.టీ.ఆర్.చౌరస్తా) వద్ద ఉన్న వారి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..

## చెన్నూర్ కేంద్రంలో బతుకమ్మ వాగు వద్ద భారీగా నిషేధిత (BT-3) నకిలీ పత్తి విత్తనాలు పట్టుకొన్న సిపి టాస్క్ ఫోర్స్ పోలీసులు..

**ఇద్దరు నిందితుల అరెస్ట్ వారి వద్ద 5.5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాదీనం, వాటి విలువ 16,50,000/-**







ప్రజావినికిడి,(చెన్నూరు):మే 28
కల్తీ,నకిలీ విత్తనాల రూపుమాపి రైతుకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలకు, ఆదేశాలకు అనుగుణంగా రైతులను నట్టేట ముంచుతున్న నకీల విత్తనాల సరఫరా జీరో స్థాయికి తీసుకరావడం, సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ సిపి టాస్క్ ఫోర్స్ బృందాలు,స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయడం జరుగుతుందని దానిలో బాగంగా కర్ణాటక నుండి విత్తనాలు కొనుగోలు చేసి మహారాష్ట్ర నుండి,రామగుండం పోలీస్ కమీషనరెట్ మీదుగా కొంతమంది నిషేధిత (బిటి-3) నకిలీ పత్తి విత్తనాలు అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సిపి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్,ఎస్సై లచ్చన్న, సిబ్బంది లతో కలిసి మంచిర్యాల జోన్ లోని చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బతుకమ్మ వాగు వద్ద ఐచర్ వ్యాన్ ను ఆపి వారిని తనిఖీ చేయగా వ్యాన్ వాహనం లో పైన ఉల్లిగడ్డ బస్తాలు వేసుకొని వాటి క్రింద సుమారు 16,50,000/- విలువైన 5.5 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత (బిటి-3) నకిలీ విత్తనాలు గుర్తించడం జరిగింది.అనంతరం వారిని విచారించగ వారి పేర్లు సొల్లు పెద్దయ్య,సొల్లు హరి కుమార్ అని అట్టి పత్తి విత్తనాలు సుబ్బారావు, గుంటూరు అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి అమాయకపు రైతులకు ఎక్కువ ధరకు అమ్ముట కొరకై తీసుకువెళు_న్నానని తెలిపారు.ఇట్టి వ్యక్తులపై యు/ సెక్షన్ 420 %r/w% 34 ఐపిసి, %Sec%.19 ఆఫ్ సీడ్స్ యాక్ట్ సెక్షన్ 15(1) ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.అని రామగుండం సీపీ శ్రీనివాస్ తెలియజేసారు.ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్,అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు చెన్నూరు టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, చిన్ను అగ్రికల్చర్ ఏవో గ్లాడ్సన్ పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి..



ప్రజావినికిడి,(చెన్నూరు):మే28,
చెన్నూర్ మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో మరియు జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నటువంటి ప్రైవేట్ అలాగే కార్పొరేట్ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిమిడి గోపాల్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా తోకల పేరుతో ఇష్టం వచ్చినట్లుగా ఒలంపియాడ్, ఐఐటి, డీజీ, టాలెంట్,మోడల్,ప్రైమ్,ఇంటర్నేషనల్,పలు రకాల పేర్లతో విద్యార్థులను విద్యాతో తల్లిదండ్రులను మాయమాటలతో మోసం చేస్తూ అడ్మిషన్లు చేయించుకుంటున్నటువంటి ప్రైవేట్ పాఠశాల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.అదేవిధంగా కనీస సౌకర్యాలు లేకుండ పుట్టగొడుగుల్లా పాఠశాలను ఏర్పాటు చేస్తూ,అక్రమంగా అడ్మిషన్లు చేసయించుకుంటు,విద్యార్థుల ను వారి తల్లిదండ్రులను మోసంచేస్తున్నారు.ఇలాంటి పాఠశాలల పైన ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తునం.లేనియెడల అన్ని విద్యాసంఘాలు కలుపుకొని మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతమని,హెచ్చరిస్తునాంని గోపాల్ తెలిపారు.



## గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను అతి త్వరలో పరిష్కరించాలి...

### విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలి...




ప్రజావినికిడి,(హైదరాబాద్):
మరికొన్ని రోజుల్లో విద్య సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జి.ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల మీద బీసీ గురుకుల సెక్రటరీ బి.సైదులు ఐఎఫ్ఎస్ కు వినతిపత్రం అందజేశారు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గత విద్యా సంవత్సరంలో విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడిచిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అలాగే నోట్ బుక్స్ అందించలేదు కావున మరో వారం రోజుల్లో 2024-25 విద్యాసంతం ప్రారంభం అవుతున్న సందర్భంగా తక్షణమే నీ గురుకుల పాఠశాలలో పాఠ్య పుస్తకాలు అందించాలి. విద్యార్థులకు ముఖ్యంగా ఫుట్బాల్ కారణంగా అనారోగ్యం పాడిన పడుతున్నందున ప్రతి గురుకుల పాఠశాలలో భోజన ఏర్పాటు కోసం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలి. విద్యార్థులు తల్లిదండ్రులకు దూరంగా హాస్టల్ లో ఉంటారు.కాబట్టి వారి మనోధైర్యాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడం కనీసం వారానికి రెండుసార్లు మానసిక నిపుణుల చేత క్లాసులు నిర్వహించాలి.విద్యార్థులకు గేమ్స్ కోసం ప్రతి క్లాస్ కి సంబంధించి ప్రత్యేకంగా ఒక పిరియడ్ నీ కేటాయించాలి.అన్ని గురుకులాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలి.గతంలో ఒక్కో గురుకులంలో వందమంది విద్యార్థులకు కేవలం ఒకటి రెండు బాత్రూంలు ఉన్నాయి అనే ఘటనలు విద్యార్థులు లైన్లో నిలబడే చిత్రలతో సహా పేపర్లలో వచ్చాయి కావున వెంటనే అవసరమైన టాయిలెట్లను తక్షణమే ఏర్పాటు చేయాలి.గత అనుభవాల దృష్ట్యా విద్యార్థులు అత్మనున్యత భావానికి లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఘటనలు పెరిగిపోతున్న కారణంగా నివారణ చర్యలు వెంటనే చేపట్టాలి. విద్యార్థులందరికీ మంచినీటి సదుపాయం కోసం తక్షణమే ప్రతి పాఠశాలలో వాటర్ కోసం ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలి. ప్రతి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సన్నబియ్యం వండిన ఆహారాన్ని పరిశుభ్రమైన కూరగాయలు అందించేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు ఏదైనా కారణం చేత ఆత్మహత్య చేసుకుంటే ఆ ఘటనకు బాధ్యులను గుర్తించి వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు తల్లిదండ్రులకు ప్రభుత్వం నుంచి గురుకుల సొసైటీ ఆర్థికంగా ఆదుకోవాలి. ప్రతి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పడుకునేందుకు బెడ్స్ సౌకర్యాలు కల్పించాలిప్రతి విద్యార్థికి అందించాల్సిన స్కూల్ డ్రెస్సులను వెంటనే అందించాలి. గతంలో చాలా చోట్ల గురుకుల సిబ్బంది అలాగే ఇతరుల మీద ఎన్నో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణ వచ్చాయి వాటిని నిరోధానికి వెంటనే చర్యలు తీసుకోవాలి
సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదు సెంటర్ ను ఏర్పాటు చేయాలి.
ఈ డిమాండ్స్ తక్షణమే అమలు చేయాలి బీసీ గురుకులాల్లో తక్షణమే భవనాల పరిశుభ్రత మరియు అవసరమైన బాత్రూంలో ఏర్పాటు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ మరియు మంచి భోజనం వసతి ఏర్పాటు చేయాలి లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో సమస్యలు పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు చేపడుతారని హెచ్చరిస్తున్నాం..ఈ కార్యక్రమంలో ఓబీసీ నాయకులు ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్జనరల్ సెక్రటరీ ఈశ్వర్ అప్ప,కోశాధికారి తట రవి,స్పోక్ పర్సన్ రాజు నాథ్,ఆఫీసు సెక్రటరీ శరత్ సింగ్,ఐటీ సెల్ వెంకటేష్,మహంకాళి జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిల్మ్ నగర్ చౌరస్తాలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి ...

**హాజరైన ఎమ్మెల్యే మాగంటి, ఎన్టీఆర్ కుమారుడు మోహన్ కృష్ణ, ఎన్టీఆర్ మనవరాలు మోహన రూప..**



ప్రజావినికిడి,(హైదరాబాద్))
జూబ్లీహిల్స్, మే 28 (ధ్వని న్యూస్ బ్యూరో): నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగాజూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ఆధ్వర్యంలో ఫిల్మ్ నగర్ చౌరస్తా దగ్గర నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద ఎన్టీఆర్ 101వ జయంతి వేడుక కార్యక్రమం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు అలాగే బి ఆర్ ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్,ఎన్టిఆర్ కుమారుడు నందమూరి మోహన్ కృష్ణ,మనవరాలు నందమూరి మోహన రూప,జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, యూసఫ్ గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్యా రావు, మరియు నందమూరి కుటుంబ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొని పూలమాలతో ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమం సందర్బంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కలం యోధుడు " సురవరం"



ప్రజావినికిడి,(నాగోల్): పత్రికా సంపాదకుడి గా,పండితునిగా బహు ముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి అన్నారు తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త. మంగళవారం,నాగోల్ లోని కో ఆపరేటివ్ బ్యాంక్ కాలనీ లో ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో,సుప్రసిద్ధ సాహితీ వేత్త సురవరం ప్రతాపరెడ్డి 128 వ జయంతి ఉత్సవం నిర్వహించారు.ఈ కార్య క్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ,ఆనాటి నిజాం నిరంకుశ పాలనలో సామాన్య ప్రజల అణచివేతని వ్యతిరేకిస్తూ, సురవరం ప్రజలను చైతన్య వంతులను చేశారన్నారు.. తెలంగాణా లో కవులే లేరనే నిందా వ్యాఖ్యలను సవాలుగా తీసుకొని, 'గోల్కొండ కవుల చరిత్ర' పేరిట పలు కవుల రచనల సంచిక గా వెలువరించారు అన్నారు.. అన్యాయాలకు వ్యతిరేకంగా తన రచనా పటిమతో నిత్యం పోరాటం చేసిన కలం యోధుడు సురవరం అన్నారు.. విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ కోయి కోటేశ్వర రావు మాట్లాడుతూ తెలంగాణ చైతన్యానికి సురవరం ప్రతాప రెడ్డి తల్లి వేరు లాంటి వారని అన్నారు. తెలుగుభాషా సాహిత్యాల వికాసానికి ఆయన చారిత్రాత్మకమైన కృషి చేశారని అన్నారు.. సభకు అధ్యక్షత వహించిన ఆకృతి సుధాకర్ సురవరం ప్రతాపరెడ్డి గొప్ప సాహితీ మార్గదర్శి అన్నారు.. ఈ కార్య క్రమం లో మదర్ థెరీసా ఫౌండేషన్ అధ్యక్షుడు చేపురి శంకర్ తో పాటు సాహిత్యాభిమానులు పాల్గొన్నారు..

## ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనం

**టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు**

**ఎన్టీఆర్ ఘాట్‌కు పోటెత్తిన ప్రముఖులు..**

ప్రజావినికిడి,(హైదరాబాద్):
దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రంలో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళులర్పించారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, ఆయా పార్టీల నాయకులు ఎన్టీఆర్‌కు ఘన నివాళు లర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి పుష్పాంజలి ఘటించారు. నందమూరి బాలకృష్ణ, పురంధేశ్వరి, జూనియర్ ఎన్టీఆర్, సహా ఇతర కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి నివాళు లర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నమస్సులర్పించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. తెలుగువారి ఘనకీర్తి.. తెలుగువారికి స్ఫూర్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.

**బాలయ్య కామెంట్స్..**

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళురల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బాలయ్య.. తెలుగువారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని, రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడని, ఎన్టీఆర్ పథకాలనే అందరూ అవలంబిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో మరింతగా ప్రజలకు సేవ చేస్తామని నందమూరి బాలకృష్ణ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అన్న అని పిలిపించుకున్న ఏకైక నేత ఎన్టీఆర్ అని రామకృష్ణ పేర్కొన్నారు. దాతల సాయంతో తిరుమలలో నిత్య అన్నదానానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. సంక్షేమ పథకాలతో పేదల జీవితాలను మార్చిన నేత ఎన్టీఆర్ అని కీర్తించారు. రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత ఎన్టీఆర్ అని దుగ్గుబాటు పురందేశ్వరి అన్నారు.



**బక్కని నర్సింహులు మాట్లాడుతూ..**
?
టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌తోనే తెలుగువారి సత్తా ప్రపంచానికి తెలిసిందన్నారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని.. ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనం అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు వెళతామన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ కృషి చేశారని, పటేల్,పట్వారి వ్యవస్థను రూపుమాపి ప్రజలకు స్వేచ్ఛ కల్పించారని అన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# "షాద్ నగర్ ఎన్ కౌంటర్" సొమ్మంతా

# యాడికి పోయింది..?

## గ్యాంగ్ స్టర్ నయీం ఆస్తులు ఏమయ్యాయి సారూ..?

## నయీం ఆస్తులపై సీఎం రేవంత్ న్యాయవిచారణ చేయిస్తారా..?

## షాద్ నగర్ లో దొరికిన ఆస్తులు నగదు,పత్రాలు ఏమయ్యాయి..

## దొరికిన నగదు పై చిదంబర రహస్యం..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
హత్యలు, కిడ్నాప్‌లు, భూకబ్జాలతో తెలంగాణ రాష్ట్రాన్ని వణికించిన గ్యాంగ్‌స్టర్ నయీం ఆస్తులు ఏమయ్యాయి? నయీం ఆస్తులు అలానే ఉన్నాయా? పరాధీనం అయ్యాయా? అనేది ఇప్పుడు ప్రశ్నగా మారింది.షాద్ నగర్ లో గ్యాంగ్ స్టర్ నయీం ఎన్ కౌంటర్ తర్వాత ఆరోజు స్వాధీనం చేసుకున్న ఆస్తి పత్రాలు నగలు నగదు ఏమయ్యాయని ప్రశ్న మొదలవుతుంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న అప్పటి షాద్ నగర్ లో ఈ ఎన్కౌంటర్ సమయంలో అప్పటి ఎస్పీ రెమా రాజేశ్వరి
మీడియాను ఎవరిని ఉదయం నుండి సాయంత్రం వరకు ఎవరిని దగ్గరికి రానివ్వలేదు కొంతమంది స్థానిక జర్నలిస్టులు సంఘటన స్థలానికి వెళితే వాళ్లను మోకాళ్లపై కూర్చోబెట్టారు. ఉదయం నుండి సాయంత్రం దాకా సాగిన ఈ తంతులో మొట్టమొదట అక్కడ చేరుకున్న జర్నలిస్టులు అనేక చిత్ర విచిత్ర విన్యాసాలు చూశారు. అనేక రూపకల్పనలు జరిగిన దాఖలాలు అక్కడ కనిపించాయి. కానీ అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ఇదంతా డ్రామా చేయించి మీడియాను దగ్గరకు కూడా రాకుండా చేశారనేది వాస్తవం. మరోసారి ఈ అంశం తెరపైకి వస్తుండడంతో
షాద్ నగర్ పట్టణంలోని మిలీనియం టౌన్ షిప్ లో జరిగిన ఆఎన్ కౌంటర్ సంఘటనలో అక్కడికి శీఘ్రంగా వెళ్లిన స్థానిక జర్నలిస్టులు కొందరు మొదట ఉన్న పరిస్థితులు ఆ తర్వాత జరిగిన పరిణామాలు అన్ని కళ్లకు కట్టినట్టు చెబుతారు.డబ్బు లెక్కింపుకు వచ్చిన పరికరాలు,డిసిఎం వాహనాల నిండా సొత్తు తీసుకెళ్లిన దాఖలాలు,పత్రాలు విలువైన వస్తువులు ఎన్నో ఊడ్చిపెట్టుకుని మరి తీసుకుపోయారు. కానీ అదంతా ఏమైందో ఇప్పటివరకు స్థానిక మీడియాకు కూడా వెల్లడించలేదు. ఇంకెవరికి కూడా తెలియదు.ఈ ఎన్ కౌంటర్ అంతా చిదంబర రహస్యమే. అయితే
నయీం ఆస్తులపై సస్పెన్స్ తీరేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని షాద్ నగర్ లో పలువురు కోరుతున్నారు. గ్యాంగ్‌స్టర్ నయీంను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్‌లో 2016 ఆగస్టు 9న ప్రత్యేక బృందం పోలీసులు ఎన్‌కౌంటర్ చేసిన విషయం తెలిసిందే.
ఆయనపై అనేక చోట్ల నమోదైన 197 కేసులను దర్యాప్తు చేసేందుకు అప్పటిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) ఏర్పాటుచేసింది.ఈ నేపథ్యంలోనే నయీం అక్రమంగా సంపాదించిన ఆస్తులను సిట్ వెలుగులోకి తెచ్చింది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్,గోవా, మహారాష్ట్ర,ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో నయీంకు స్థిరాస్తులు ఉన్నట్లు సిట్ అప్పటిలో నిర్ధారించింది. నయీం పైనా ఆయన బినామీల పేరిట ఉన్న ఆస్తుల విలువ సుమారు రూ.1,200 కోట్లు ఉండొచ్చని ఆదాయపు పన్ను శాఖ కూడా అప్పటిలో అంచనా వేసింది.

### షాద్ నగర్ ఎన్ కౌంటర్ ద్వారా..

షాద్ నగర్ ఎన్ కౌంటర్ ద్వారా అప్పట్లో పోలీసులు కొన్ని విషయాలు మాత్రమే మీడియా దృష్టి తెచ్చారు.తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్,గోవా, మహారాష్ట్ర,ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో 1015 ఎకరాల భూములు, లక్షా 67 వేల 117 చదరపు అడుగుల ఇళ్ల స్థలాల్ని ఎన్ కౌంటర్ తర్వాత సిట్ గుర్తించింది.నయీం డెన్‌లో నిర్వహించిన సోదాల్లో 2 కోట్ల 8 లక్షల 52 వేల 400 రూపాయల నగదుతోపాటు1.90 కిలోల బంగారు ఆభరణాలు,873 గ్రాముల వెండి వస్తువులు,258 సెల్‌ఫోన్లు,వేర్వేరు వ్యక్తుల పేర్లతో ఉన్న 203 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు,పేలుడు పదార్థాలు, ఖరీదైన కార్లు, ద్విచక్ర వాహనాల్ని అప్పటిలో పోలీసులు అధికారులు స్వాధీనం చేసుకున్నారు.అయితే షాద్ నగర్ విలీనం టౌన్షిప్ లో పెద్ద ఎత్తున లభించిన నగదు వస్తువులు ఆస్తి పత్రాలు బయటికి రాలేదనే విమర్శ ఉంది.
నయీం ఇంట్లో పట్టుబడ్డ వంటమనిషి ఫర్హానా పేరిట హైదరాబాద్, సైబరాబాద్‌తో పాటు రంగారెడ్డి,నల్లగొండ జిల్లాల్లో సుమారు 30 నుంచి 40 ఇళ్లు,ఇంటి స్థలాలు రిజిస్ట్రేషన్ చేసినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. ఫర్హానా పేరుతో ఉన్న ఆస్తుల విలువే వందల కోట్లు ఉంటుందని సమాచారం.చరాస్తుల గురించి అనుమానం లేకపోయినా కూడా స్థిరాస్తుల గురించి మాత్రం పలు అనుమానాలు చెలరేగుతున్నాయి.ఆ ఆస్తులన్నీ కూడా పరాధీనం అయ్యాయని కూడా కొందరు అంటున్నారు. రాజకీయ నాయకులు ఆ ఆస్తులను గుర్తించి తమ పేరిట మార్చుకున్నారని కూడా అంటున్నారు. అప్పటిలో నయీం తన పేరు మీద,తన కుటుంబ సభ్యులు, అనుచరుల పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూములను ప్రభుత్వం ఎలా స్వాధీనం చేసుకుంటుందనేది సమస్యగా ఉండేది. ఒకసారి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తికే అన్ని హక్కులూ లభిస్తాయి.బెదిరింపులతో ఆస్తులు కూడపెట్టుకున్నా అన్ని ఆస్తులను సంపాదించే శక్తి నయూంకు లేదన్న కారణాలతో అక్రమాస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని అప్పటిలో అనుకున్నారు.అయితే అక్రమాస్తులను బాధితులకు అప్పగించే విషయంలో చట్టపరమైన సమస్యలు వస్తాయని కూడా అప్పటిలో భావించారు.బెదిరించి బలవంతంగా తీసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూములు కాబట్టి వాటిని బాధితులకు అప్పగించాలనే వాదన ఉంది. ఆ దిశగా కూడా కొంత ప్రయత్నం చేశారు.ఆ ముసుగులో కూడా అక్రమాలు చోటు చేసుకున్నాయని ఇప్పుడున్న ప్రభుత్వానికి కొందరు ఉప్పందిస్తున్నారు.
పోలీసు అధికారులు, ప్రభుత్వ పెద్దలు కూడా దాన్ని తొలుత సమర్థించారు.ఈ ప్రక్రియ న్యాయస్థానం ద్వారానే జరగాల్సి ఉంటుంది.అయితే, ఆక్రమించుకున్న ఆస్తులు బాధితులకు అప్పగించేందుకు సాంకేతికపరమైన సమస్యలు వచ్చాయి. ఆక్రమణల్లో నయీం చట్టబద్ధమైన వ్యూహాన్ని అనుసరించాడు.
నయీం రెండు రకాలుగా ఆస్తులు సంపాదించేవాడు.తన అనుచరుల ద్వారా ఆస్తుల సమాచారం సేకరించి,వాటి యజమానులకు ఎంతో కొంత ముట్టజెప్పి ఆక్రమించుకునే వాడు. ఎవరైనా భాగస్వామ్య వివాదాలతో తన వద్దకు వస్తే ఇద్దర్నీ కాదని ఆ ఆస్తిని తనపరం చేసుకునేవాడు. ఆక్రమించుకున్న ఆస్తులను నయానోభయానో చట్టబద్ధంగా తన పేరుతోనే, అనుచరులు, బంధువుల పేరుతోనే రిజిస్ట్రేషన్ చేయించుకునేవాడు. సంబంధిత దస్త్రాలన్నీ తన వద్దనే ఉంచుకునేవాడు.అయితే ఎన్ కౌంటర్ తర్వాత నయీం భూములు ఏమయ్యాయి అనే అంశంపై ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి స్థాయి న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ వినిపిస్తున్నది. చూడాలి మరి సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తారో.ఆ చిదంబర రహస్యాన్ని ఎలా బయటికి తీస్తారు వేచి చూడాలి.షాద్ నగర్ ఎన్కౌంటర్ పై అన్ని అనుమానాలే ఉన్నాయన్నది మాత్రం జగద్వితం.

# సంచలనం.. ఫోన్ ట్యాపింగ్‌లో కీలక వ్యక్తుల పేర్లు..

**కామారెడ్డి పై స్పెషల్ ఫోకస్..**
**అనేకమంది వీఐపీలు తదితర వ్యాపారులకు బ్లాక్ మెయిల్..**
**ల్యాండ్ సెటిల్మెంట్లు ఇతర కుట్రలు..**

ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో సంచలనం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక వ్యక్తులు పేర్లు వెలుగులోకి వచ్చాయి. ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ భుజంగరావు తన వాంగ్మూలంలో సంచలన విషయాలు వెల్లడించాడు. బీఆర్ఎస్ పార్టీకి అవసరమైన అన్ని పనులు చేసినట్లు భుజంగరావు తన వాంగ్మూలంలో స్పష్టం చేశాడు. బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసే వారి ఫోన్లను ట్యాప్ చేసినట్లు భుజంగరావు స్పష్టం చేశాడు.

**భుజంగరావు వాంగ్మూలంలోని కీలక వివరాలు..**
బీఆర్ఎస్ పార్టీకి అవసరమైన అన్ని పనులు చేసి పెట్టాం. ఆ పార్టీకి వ్యతిరేకంగా పని చేసే వారి ఫోన్లను ట్యాప్ చేశాం. ప్రణీత్ రావు సహకారంతోనే ట్యాపింగ్ చేశాం. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఆర్థిక సాయం అందించే వారి ఫోన్లను ట్యాప్ చేశాం. బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ వ్యతిరేక స్వరం వినిపించే నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసి.. ఎస్ఓటీ, టాస్క్ ఫోర్స్ అధికారుల సహకారంతో ముందుకు వెళ్లాం. ప్రతిపక్ష నేతలు, విద్యార్థి నాయకులు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాపింగ్ చేశాం. ప్రతిపక్ష నేతల కుటుంబ సభ్యుల ఫోన్లు, వాహనాలను ట్రాక్ చేశాం.

**మూడు ఉపఎన్నికల్లోనూ ట్యాపింగ్..**
జీహెచ్ఎంసీ ఎన్నికలతో పాటు.. మూడు ఉప




ఎన్నికల సమయంలోనూ ఫోన్లను ట్యాపింగ్ చేశాం. రాజకీయ సమాచారాన్ని ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌తో పాటు మరో ప్రైవేట్ వ్యక్తి ద్వారా తెలుసుకున్నాం. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ సపోర్టర్ల ఫోన్లను ట్యాప్ చేశాం. మాదాపూర్ ఎస్ఓటి నారాయణ సపోర్ట్‌తో ఆపరేషన్ చేశాం. అక్టోబర్‌లో ఎన్నికల సంఘం రాధాకిషన్ రావుతో పాటు పలువురిని బదిలీ చేసింది. ఎలాగైనా సరే మూడోసారి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు ప్లాన్ చేశాం.

**సెటిల్మెంట్స్..**
సివిల్ తగాదాలను సెటిల్ చేశాం. కంపెనీలు, వీఐపీలు, వ్యాపారవేత్తల పలు వివాదాలను బీఆర్ఎస్ నేతల సూచనలతో సెటిల్ చేశాం. రెండు ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి డబ్బులను పెద్దఎత్తున తరలించాం. ఎన్నికల ముందు బీఆర్ఎస్ నేతల ఆదేశాల ప్రకారం టాస్క్‌ఫోర్స్ వాహనాల్లో డబ్బులు తీసుకెళ్లాం. రియల్టర్ సంధ్యా శ్రీధర్ రావును రూ.13కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్స్ కొనేలా చేశాం. మాట వినకపోతే క్రిమినల్ కేసులతో చిత్రహింసలు పెట్టాం.

**కామారెడ్డిపై స్పెషల్ ఫోకస్.. కేటీఆర్‌ను విమర్శించిన ఏ ఒక్కరినీ వదల్లే..**
కామారెడ్డి ఎన్నికల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. బీజేపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డిపై ప్రత్యేక నిఘా పెట్టాం. హైకోర్టు జడ్జితో పాటు అడ్వకేట్ల ఫోన్లను కూడా ట్యాప్ చేశాం. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కేసులో నాటి మంత్రి కేటీఆర్‌ను విమర్శించిన ఏ ఒక్కరినీ వదల్లేదు. ప్రతి ఒక్కరి ఫోన్లను ట్యాపింగ్ చేశాం. అని భుజంగరావు తన వాంగ్మూలంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను పూసగుచ్చినట్లు వెల్లడించారు.

**వెలుగులోకి కీలక వ్యక్తుల పేర్లు..**
ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఇంటెలిజెన్స్ ఐటీ నవీన్ చందన్ పేరును కూడా భుజంగరావు ప్రస్తావించారు. ఎస్ఓటీ డీసీపీ నారాయణ పేరు కూడా వెలుగులోకి వచ్చింది. ఎన్నికలకు ముందు రాధా కిషన్ రావు బదిలీ కావడంతో ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్ రావు సైబరాబాద్ ఎస్ఓటీ టీమ్‌ను సంప్రదించారు అని భుజంగరావు తెలిపారు.
'ఆ ఎస్ఓటీ టీమ్ ద్వారా భారీగా నగదును తరలించాం. తరలించిన నగదు అంతా బీఆర్ఎస్ నేతలకు పోలీసులు స్వయంగా అందజేశారు. రాధా కిషన్ బదిలీ తర్వాత కొత్తగా వచ్చిన టాస్క్‌ఫోర్స్ డీసీపీకి మరికొన్ని ఆదేశాలు జారీ చేశారు. టాస్క్ ఫోర్స్ డీసీపీ నికిత పంత్ బీఆర్ఎస్ నేతల ఆదేశాలను పట్టించుకోలేదు. దీంతో ప్రభాకర్ రావు టీమ్ ఎస్ఓటీని ఆశ్రయించింది. ఓ న్యూస్ పేపర్ యజమాని.. మరో న్యూస్ ఛానెల్ యజమాని ఇచ్చిన సమాచారం మేరకు కీలక వ్యక్తుల ఫోన్లను ట్యాప్ చేశాం. ప్రభావకర్ రావుతో పాటు.. మాజీ ఇంటెలిజెన్స్ ఐటీ నవీన్ చంద్ ఇచ్చిన అత్యాధునిక పరికరాలతో మరింత మెరుగ్గా ఫోన్ ట్యాపింగ్ చేశాం' అని భుజంగరాలు వెల్లడించారు.





# మెగాస్టార్‌కు గోల్డెన్ వీసా ఇచ్చిన యూఏఈ

ప్రముఖ సినీ నటుడు చిరంజీవికి మరో అరుదైన గౌరవం దక్కింది. యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్ గోల్డెన్ వీసాను ఆయన అందుకున్నారు. ఇటీవల పద్మవిభూషణ్ గెలుచుకున్న చిరంజీవికి తాజాగా గోల్డెన్ వీసా దక్కడంతో అభిమానుల ఆనందానికి అంతేలేకుండా పోయింది. నెట్టింట ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి యూఏఈ ప్రభుత్వం ఈ వీసాను అందిస్తుందన్న విషయం తెలిసిందే. ఇన్వెస్టర్లు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, నటులు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 ఏళ్ల కాలపరిమితితో యూఏఈ ఈ వీసాను అందిస్తోంది. గతంలో భారత చిత్రపరిశ్రమకు చెందిన షారుఖ్ ఖాన్, అల్లు అర్జున్, దుల్కర్ సల్మాన్, త్రిష, అమలాపాల్, మోహన్‌లాల్, మమ్ముట్టి, టొవినో థామస్ తదితరులు గోల్డెన్ వీసా అందుకున్నారు. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ కథ, రూ. 200 కోట్ల బడ్జెట్‌తో దీన్ని రూపొందిస్తున్నారు. యాక్షన్ సన్నివేశాలు సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని సమాచారం. మూవీలో ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే త్రిష, ఆషికా రంగనాథ్‌ల పేర్లను చిత్రబృందం ప్రకటించింది. సురభి, ఇషా చావ్లా, మీనాక్షి చౌదరి పేర్లను త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కల్కి అప్డేట్...
## మోడ్రన్ లక్ష్మిదేవి 'పద్మ'



ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబోలో రూపొందుతున్న కల్కి 2898 ఏడీ సినిమా పై అంచనాలు రోజు రోజుకు పెరుగుతూనే ఉన్నాయి. ఇటీవల బుజ్జీ ని పరిచయం చేయడం ద్వారా అంచనాలు మరింతగా పెంచారు. ఆకాశమే హద్దు అన్నట్లుగా పెరుగుతున్న అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. కల్కి లో ప్రభాస్ ను భైరవ గా చూడబోతున్నాం. ఇక అమితాబచ్చన్ ను అశ్వత్థామ పాత్రలో చూపించబోతున్నట్లు చిత్ర యూనిట్ సభ్యులు ఇప్పటికే అధికారికంగా రివీల్ చేయడం జరిగింది. ఇతర పాత్రల పేర్లు ఏంటి, వారు ఎలా ఉండబోతున్నారు అనే విషయమై సస్పెన్స్ నెలకొంది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకునేను హీరోయిన్‌గా నటింపజేయడం జరిగింది. ఆమె కు సంబంధించిన లుక్ ను ఇప్పటికే రివీల్ చేశారు. అయితే ఆమె పాత్ర పేరు విషయంలో మాత్రం సస్పెన్స్ కొనసాగుతోంది. ప్రస్తుతం కల్కి లో దీపిక పదుకునే యొక్క పాత్ర మరియు ఆమె పేరుకు సంబంధించిన విషయాలపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో దీపికా పదుకునేను పునర్జన్మ పొందిన లక్ష్మిదేవి పాత్రలో చూడబోతున్నామట. అంటే మోడ్రన్ లక్ష్మి దేవిని పద్మ అనే పేరుతో కల్కి లో దర్శకుడు చూపించబోతున్నాడు. : డైరెక్టర్ కృష్ణ చైతన్య ప్రభాస్ మరియు దీపిక పదుకునేల మధ్య ఉండే సంబంధం, ఇద్దరి కాంబో సన్నివేశాలు ఎలా ఉంటాయి అనేది ప్రతి ఒక్కరికి ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమాను జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు. కల్కి సినిమాలో యూనివర్సిల్ స్టార్ కమల్ హాసన్ ప్రధానమైన పాత్రలో కనిపించబోతున్నాడు. దుల్కర్ సల్మాన్, దిశా పటానీతో పాటు ఇంకా ఎంతో మంది స్టార్స్ ఈ సినిమాలో కనిపించబోతున్నారు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సినిమా హాలీవుడ్ లో సైతం విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారు. రూ.700 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను రూపొందించారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా రూ.1500 కోట్ల నుంచి రూ.2000 కోట్ల వరకు వసూళ్లు చేస్తుందనే నమ్మకంను యూనిట్ సభ్యులతో పాటు ప్రభాస్ ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. ప్రభాస్ కి ఉన్న స్టామినా నేపథ్యంలో కల్కి వసూళ్ల పై అందరిలో ఆసక్తి నెలకొంది.

# మరోసారి రవితేజ జోడీ కడుతున్న శ్రీలీల!





టాలీవుడ్ లో కెరియర్ ను మొదలుపెడుతూనే రాకెట్ స్పీడ్ తో దూసుకుపోయిన కథానాయికల జాబితాలో శ్రీలీల కనిపిస్తుంది. అందం .. అభినయం .. డాన్స్ .. ఈ మూడు విషయాల్లో వంకపెట్టలేని హీరోయిన్ ఆమె. అలాంటి శ్రీలీలకు ఈ మధ్య వరుస పరాజయాలు ఎదురవుతూ రావడం ఆమె అభిమానులను నిరాశపరిచిన అంశం. శ్రీలీల చేసిన 'ఆదికేశవ' .. 'ఎక్స్ ట్రా ఆర్డినరీ మెన్' సినిమాలు చాలా దారుణమైన పరాజయాలను చూశాయి. ఆ తరువాత వచ్చిన 'గుంటూరు కారం' యావరేజ్ టాక్ నే తెచ్చుకుంది. ప్రస్తుతం 'ఉస్తాద్ భగత్ సింగ్' మాత్రమే సెట్స్ పై ఉంది. ఈ నేపథ్యంలో ఆమె మరోసారి రవితేజతో కలిసి సందడి చేయనుందనే టాక్ బలంగా వినిపిస్తోంది. ప్రస్తుతం రవితేజ 'మిస్టర్ బచ్చన్' సినిమా చేస్తున్నాడు. ఆ తరువాత సినిమాను ఆయన సితార బ్యానర్లో చేయనున్నట్టుగా సమాచారం. ఈ సినిమాతో భాను భోగవరపు దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ సినిమా కోసం కథానాయికగా శ్రీలీలను తీసుకోనున్నారని సమాచారం. అదే నిజమైతే, 'ధమాకా' తరువాత ఈ జంట సందడి చేసే సినిమా ఇదే అవుతుంది.

# 'బచ్చల మల్లి'గా
## అల్లరి నరేశ్ మాస్ లుక్!





అల్లరి నరేశ్ కొత్తగా ఏమేమీ చేయవచ్చునో తెరపై అవి చేసేస్తూ ముందుకు వెళుతున్నాడు. 'నా సామిరంగ'లో ఒక కీలకమైన పాత్రను చేసిన ఆయన, ఆ తరువాత 'ఆ ఒక్కటీ అడక్కు' అంటూ కామెడీకి రొమాంటిక్ టచ్ ఇచ్చాడు. అలాంటి అల్లరి నరేశ్ ఈ సారి కామెడీకి మాస్ యాక్షన్ టచ్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు.అల్లరి నరేశ్ చేస్తున్న ఆ సినిమా పేరే 'బచ్చల మల్లి'. హాస్య మూవీస్ బ్యానర్ రాజేశ్ దండా నిర్మిస్తున్న ఈ సినిమాకి, సుబ్బు దర్శకత్వం వహిస్తున్నాడు. విశాల్ చంద్రశేఖర్ సంగీతాన్ని సమకూర్చుతున్నాడు. కొంతసేపటి క్రితం ఈ సినిమా నుంచి అల్లరి నరేశ్ లుక్ ను రివీల్ చేస్తూ ఒక పోస్టర్ ను వదిలారు. రిక్షా నడిపే వ్యక్తిగా 'బచ్చల మల్లి' పాత్రలో అల్లరి నరేశ్ కనిపిస్తున్నాడు. మెడలో తాయెత్తు .. చేతికి కాశీ దారం .. పొగ తాగుతూ కాస్త కేర్ లెస్ గా కనిపిస్తున్నాడు. చూస్తుంటే లోకల్ రౌడీ ట్యాగ్ ఉన్నట్టే అనిపిస్తోంది. వాతావరణం చూస్తుంటే ఇది 1980లలోని కథగా కనిపిస్తోంది. 'తుని' నేపథ్యంలో ఈ కథ నడుస్తుందని అంటున్నారు.

# ఫిట్నెస్ తో షాక్ ఇస్తున్న సీనియర్ నరేష్



సీనియర్ నటుడు నరేష్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో అత్యధిక డిమాండ్ ఉన్న ఆర్టిస్టులలో ఒకరు. తన నటనతో కామెడీ సీరియస్ డ్రామా ఏమోషనల్ సీన్స్ ను మరో లెవెల్ కు తీసుకు వెళ్లగల బెస్ట్ యాక్టర్. ఇక ఆయన సోషల్ మీడియాలో ఇప్పుడు తన ఫిట్నెస్ తో హాట్ టాపిక్ గా నిలుస్తున్నారు. 80వ దశకంలో 'నాలుగు స్తంభాలాట', 'శ్రీవరికి ప్రేమలేఖ' వంటి హిట్ చిత్రాలలో హీరోగా అప్పట్లో మంచి క్రేజ్ అందుకున్నాడు నరేష్. అనంతరం 90వ దశకంలో 'చిత్రభలారే విచిత్రం', 'జంబలకిడి పంబ' వంటి సినిమాలు ఒక ట్రెండ్ సెట్ చేశాయి. 2000ల ప్రారంభంలో సినీ రంగం నుంచి కొంత కాలం విరామం తీసుకొని, రాజకీయాల్లో ప్రవేశించారు. 2005లో మళ్లీ సినిమాలలో రీ-ఎంట్రీ చేసి, పాత్ర చిత్రణలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఒకవైపు కథానాయకుడి పాత్రల్లోనూ, మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా సక్సెస్ సాధించారు. ఆయన రోజుకు 3 నుంచి 4 లక్షల రూపాయల వరకు పారితోషికం తీసుకుంటారని వార్తలు వినిపిస్తున్నాయి. పాత్రల కోసం శారీరకంగా, మానసికంగా సిద్ధంగా ఉంటానని, అవసరమైతే ప్రతికూల పాత్రలకైనా సిద్ధమని చెప్పారు. నరేష్ కు ఛాలెంజింగ్ రోల్స్ అంటే ఎంతో ఇష్టమట. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి సినిమా 'విశ్వంబర' కోసం జిమ్‌లో కసరత్తులు చేస్తూ కనిపించారు. ఇదే తీరులో నాగార్జున, వెంకటేష్, మహేష్ బాబు వంటి ప్రముఖులు కూడా తమ శారీరక ఫిట్‌నెస్ పై దృష్టి సారిస్తున్నారు. ఐదు పదుల వయసు దాటినా కూడా ఎంతో ఎనర్జిటిక్ గా కనిపిస్తున్నారు. ఇక యువ హీరోలలో యంగ్ ఎన్టీఆర్, రామ్ చరణ్ వంటి నటులు కూడా ఫిట్‌నెస్‌కు పెద్ద పీట వేస్తున్నారు. ఇటీవలి కాలంలో కొత్తవారైన నటులు పార్టీలు, పబ్‌లలో ఎక్కువగా గడుపుతూ ఉంటారు. కానీ ఈ సీనియర్ నటులు చూపిస్తున్న క్రమశిక్షణ అందరికి ప్రేరణగా నిలుస్తుందని చెప్పవచ్చు, ఫిట్‌నెస్ పై దృష్టి సారించడం ద్వారా, కొత్తవారు కూడా సీనియర్ తారలతో పోటీగా నిలబడగలుగుతారు. నరేష్ విజయకృష్ణ ఒక స్ఫూర్తిదాయకంగా మారి, ఇండస్ట్రీలోకి వచ్చినా ఏళ్ళు గడుస్తున్నా అదే ఆదరణను అందుకుంటున్నారు. ఇక పరిశ్రమలో తన స్థానం నిలబెట్టుకోవడం కంటే, తన ఫిట్‌నెస్ ద్వారా కొత్త తారలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# 'యక్షిణి' విడుదలకి తేదీ ఖరారు



ప్రముఖ ఆర్కా మీడియావర్క్స్ బ్యానర్ పైప్‌లైన్‌లో అనేక ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. వాటిలో ఇటీవలి ప్రకటనలో, బ్యానర్ OTT ప్లాట్‌ఫారమ్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ కోసం ప్రత్యేకంగా నిర్మించబడిన యక్షిణి అనే కొత్త వెబ్ సిరీస్‌ను వెల్లడించింది.తేజ మార్ని ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. యక్షిణిలో వేదిక, మంచు లక్ష్మి, రాహుల్ విజయ్ మరియు అజయ్ కీలక పాత్రలో నటిస్తున్నారు. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం, ఈ సోషియో-ఫాంటసీ సిరీస్ జూన్ 14న OTT ప్లాట్‌ఫారమ్‌లో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, బంగ్లా మరియు మరాఠీ భాషలలో ప్రసారానికి అందుబాటులోకి రానుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613